సన్మానం

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 26 : చేవెళ్ల మండల పరిధిలోని సింగప్పగూడ పంచాయతీ మాజీ పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మాజీ పాలక వర్గం సభ్యులు మాజీ సర్పంచ్ రహీమా బేగం, ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మల్గారి రమణారెడ్డి, అలీ, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆపిల్ ఎవెన్యూ కాలనీ అధ్యక్షుడిగా చెన్నారెడ్డి

కాలనీ అధ్యక్షుడిగా ఎన్నికైన చెన్నారెడ్డి

తుర్కయంజాల్, ఫిబ్రవరి 26 : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ ఆపిల్ ఎవెన్యూ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాయిని చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పాతూరి వికాశ్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

గుడికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం

హరికృష్ణ

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 26: గుడికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం.. తారామతిపేటలోని సాయి ప్రియనగర్‌కు చెందిన దుబ్బ హరికృష్ణకు మతిస్థిమితం సరిగా లేదు. ఈ నెల 22వ తేదీన ఇంటి ఎదురుగా ఉన్న బీరప్ప గుడికి వెళ్లివస్తానని చెప్పి సాయంత్రం వరకు కూడా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికారు. హరికృష్ణ భార్య హేమలత ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సైదయ్య చెప్పారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

నందిగామ : కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎంపీపీ ప్రియాంకగౌడ్

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, ఫిబ్రవరి 26 : అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండల కేంద్రంలో సోమవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎంపీపీ ప్రియాంకగౌడ్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం నందిగామలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల పథకాలను ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. సంక్షేమంతో పాటు గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్‌గౌడ్, వైస్ ఎంపీపీ మంజుల, ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ, కుమారస్వామిగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు రాజ్ గోపాల్, అశోక్, మాజీ చైర్మన్ జిల్లెల రాంరెడ్డి, తహసీల్దార్ రాజేశ్వర్, నాయకులు బాల్‌రెడ్డి, జంగ నర్సింహ, లింగం, తుమ్మల నర్సింహులు, వెంకట్‌రెడ్డి, బుచ్చయ్య, లింగంగౌడ్, అంజి, శివగౌడ్, శ్రీశైలం, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి

కొత్తూరు : గ్రామాల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. కొత్తూరు మండలంలోని తీగాపూర్ నుంచి ఫాతిమాపూర్ వరకు హెచ్ఎండీఏ నిధులు రూ.45 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్ల నిర్మాణంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రోడ్డు పది కాలాల పాటు ఉండేలా నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. గ్రామస్తులు దగ్గరుండి రోడ్డు వేయించుకోలాన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీలత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మెండె కృష్ణయాదవ్, ఎంపీటీసీ జగన్‌మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు మైసగళ్ల రమేశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పద్మారావు, తీగాపూర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

పదవులకు రాజీనామా చేసి పార్టీలు మారాలి

- చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 26 : పార్టీలు మారే నాయకులు పదవులకు రాజీనామా చేసి మారాలని, రాజీనామా చేయకుండా మారడం సరికాదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిలర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో కారు గుర్తుపై గెలిచి పార్టీలు మారడం సమంజసం కాదన్నారు. వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్లు పదవులకు రాజీనామా చేసి పార్టీలు మారాలని అన్నారు. సమావేశంలో విజయలక్ష్మి, లక్ష్మమ్మ, శ్వేత, శ్రీనాథ్‌గౌడ్, అశోక్, పార్థ రాధ, చంద్రమౌళి, కోఆప్షన్ సభ్యుడు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడికి అండగా నిలిచిన స్నేహితులు

కడ్తాల్, ఫిబ్రవరి 26 : ప్రమాదానికి గురై ఇంట్లోనే ఉంటున్న మిత్రుడికి అండగా నిలిచారు తోటి స్నేహితులు. మండల పరిధిలోని వాసుదేవ్‌పూర్ గ్రామ పంచాయతీలో గల రాజీవ్‌నగర్ తండాకు చెందిన శోభన్ గతేడాది విద్యుత్ ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. సోమవారం శోభన్‌ను తండాకు చెందిన తోటి స్నేహితులు పరామర్శించారు. ఆపదలో ఉన్న స్నేహితుడికి వారు రూ.26 వేలు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, ఝాన్సీరామ్, రవి, తులసీరామ్, నాను, గణేశ్, భాస్కర్, దస్రు, కిషన్, మోహన్, శివకుమార్, విజయ్, శ్రీరామ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో షబ్-ఏ-బరాత్

ఆమనగల్లు : జామా మసీద్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కడ్తాల్, ఫిబ్రవరి 26 : మండల కేంద్రంతో పాటు మక్తమాదారం, న్యామతాపూర్, రావిచేడ్, సాలార్‌పూర్, చరికొండ, ముద్విన్, ఏక్వాయిపల్లి, కర్కల్‌పహాడ్ గ్రామాల్లో ముస్లింలు షబ్-ఏ-బరాత్ పర్వదినాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మసీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కడ్తాల్ పట్టణంలోని మసీద్ ఖుబా, మజీద్ ఆర్షద్‌లలో ఇమామ్‌లు జహీరుద్దీన్, తాజీబ్ ఆధ్వర్యంలో ముస్లింలు ప్రార్థనలు చేశారు. షబ్-ఏ-బరాత్ సందర్భంగా మసీద్‌లను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. కార్యక్రమంలో మజీద్ కమిటీల అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, అహ్మద్ జానీ, ఉపాధ్యక్షుడు జావిద్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, ఆశ్రఫ్, అబ్దుల్‌వాహబ్, అసిఫ్‌అలీ, ఇర్షాద్, షకీల్, అనీస్, మహబూబ్‌అలీ, యూనుస్ పాల్గొన్నారు.

ఆమనగల్లు : పట్టణంలోని జామా మసిద్, మహ్మదీయ మసీద్, మసీద్ హమాదే హిలాల్‌లలో ఆదివారం రాత్రి ముస్లింలు షబ్ ఏ బరాత్‌ను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు, దువ్వా నిర్వహించారు. అనంతరం జాగరణ చేశారు. కార్యక్రమంలో మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ : మండల కేంద్రంలోని మసీద్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

- 15 తులాల బంగారం, రూ. 30 వేల నగదు అపహరణ

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 26 : తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. శంకర్‌పల్లి సీఐ వినాయకరెడ్డి కథనం ప్రకారం... మున్సిపాలిటీ పరిధిలోని బ్లూ ఉడ్స్‌కాలనీలో నివాసముంటున్న సునీల్‌కుమార్ ఈ నెల 22న ఇంటికి తాళం వేసి తన కుటుంబంతో కలిసి మొయినాబాద్‌లోని బంధువుల వద్దకు వెళ్లాడు. అయితే ఆదివారం రాత్రి ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టబడి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. దొంగలు తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న 15 తులాల బంగారం, రూ. 30 వేల నగదును చోరీ చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వినాయక రెడ్డి తెలిపారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక సారథి కళాకారులు

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 26: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని రంగారెడ్డి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధి పసుమాముల గ్రామంలో ప్రభుత్వ పథకాలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని వార్డు కార్యాలయం వద్ద పాటలు పాడుతూ పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అనారోగ్యాలు దరిచేరుతాయని వివరించారు. కార్యక్రమంలో కళాకారులు యాదయ్య, విద్యానందాచారి, కిష్టయ్య, మోహన్, మల్లంపల్లి రాజు, ఎం స్వర్జన్ రాజు, దుర్గాప్రసాద్, సునీత, మౌనిక, యాదమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన మురళిని సన్మానిస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, ఫిబ్రవరి 26 : సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గాన్గుమార్లతండా గ్రామ పంచాయతీలోని ఆంజనేయస్వామి ఆలయంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి జడ్పీటీసీ రూ.1,25,000, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మేఘా మురళి రూ.1,00,116, మాజీ ఉప సర్పంచ్ పాండూనాయక్, రూ.50 వేలు ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పాండు, హరి, లక్ష్మణ్, రాజు, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అవసరం

పాఠశాలకు ప్రింటర్‌ను అందజేస్తున్న ప్రశూల్‌రెడ్డి

షాబాద్, ఫిబ్రవరి 26: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని షాబాద్ తెలంగాణ మాడల్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీవాచ్య అన్నారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో నాగరకుంట గ్రామానికి చెందిన నెంటూరి హన్మంత్‌రెడ్డి ట్రస్ట్ సభ్యుడు నెంటూరి ప్రశూల్‌రెడ్డి పాఠశాలకు ప్రింటర్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...పేద విద్యార్థులను దాతలు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎన్. రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాఘవేందర్, వెంకటేశ్వర్లు, రబియా, హేమలత, నాయకులు హస్మత్‌పాషా, సత్యనారాయణరెడ్డి, శివకుమార్, రామస్వామి, విష్ణు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పలకలు అందజేత

చేవెళ్లటౌన్, ఫిబ్రవరి 26 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న పేద పిల్లలను దాతలు ఆదుకోవాలని టీచర్లు ప్రవీణ, ఉమారాణి అన్నారు.చేవెళ్ల గ్రామానికి చెందిన కీర్తిశేషులు అత్తెల్లి లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం అతడి కుటుంబ సభ్యులు సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు పలకలు, బలపాలు అందజేశారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు భవానీజగన్నాథ్ రెడ్డి, మౌనికాశ్రీనాథ్ రెడ్డి, వారి కుమారులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనికేత్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ముగిసిన లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

కడ్తాల్, ఫిబ్రవరి 26 : మండల కేంద్రంలో కొలువైన భూనీలా సమేత లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు కుంకుమార్చన, ఆలయ ఆవరణలో పూర్ణాహుతి, చక్రతీర్థం, నాగవల్లి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని గరుడ వాహనంలో పూజలు నిర్వహించి గ్రామంలోని ప్రధాన వీధులగుండా ఊరేగించారు. ఆదివారం రాత్రి హనుమాన్ చాలీసా పారాయణం, ఆకు పూజ తదితర కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ వేణుగోపాల్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు భాస్కర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదయ్యగౌడ్, శాయిరెడ్డి, నరేందర్‌రెడ్డి, రాములు, శ్రీకాంత్, బాబు, శ్రీను, శ్రీరాములు, మల్లేశ్, ఆలయ అనువంశీక అర్చకులు రఘురాం, వేణుగోపాల్, శ్రీధర్, శ్రీమన్నారయణ, నర్సింహ్మ, పవన్‌కల్యాణ్, భక్తులు పాల్గొన్నారు.

కడ్తాల్ : గరుడ వాహనంపై చెన్నకేశవ స్వామిని ఊరేగిస్తున్న భక్తులు

ఘనంగా భవానీ రామలింగేశ్వర స్వామి కల్యాణం

ఆమనగల్లు, ఫిబ్రవరి 26 : ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని అయప్పకొండ వద్ద ఉన్న భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఆలయ నిర్వాహకుడు రేగట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఉదయం నుంచి ఆలయంలో గణపతి పూజ, కంకణధారణ, రుద్రాభిషేకం, అలంకరణ, హరతి , స్వామి వారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు సాయిలు, అశోక్, నాగిళ్ల శ్రీనివాస్, వెంకట్, గుజ్జరి గోపి, శ్రీనివాస్ రెడ్డి , పెద్ద ఎత్తున్న భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మంచాల, ఫిబ్రవరి 26 : క్రూజర్ వాహనం.. కారు ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా పలువురు గాయపడిన ఘటన మంచాల పోలీసుస్టేషన్ పరిధిలోని ఆగాపల్లి సాగర్‌రహదారిపై జరిగింది. సీఐ బాబ్యానాయక్, స్థానికుల కథనం ప్రకారం.. ఇబ్రహీం పట్నం నుంచి ఆగాపల్లికి వంగూరి ఎర్రేశ్ (40) తన మారుతి కారులో వస్తుండగా.. మాల్ నుంచి హైదరాబాద్ వైపు అతి వేగంగా వెళ్తున్న క్రూజర్ వాహనం ఆ కారును బలంగా ఢీకొట్టడంతో ఎర్రేశ్ అక్కడిక క్కడే మృతిచెందాడు. క్రూజర్‌లో ఉన్న పలువురికి స్వల్ప గాయాల య్యాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి.. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

అపూర్వ సమ్మేళనం

మంచాల, ఫిబ్రవరి 26: జాపాల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో 2010-11 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన వారు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సందడిగా గడిపారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 26: అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన తోర్పునూరి మల్లేశ్ గతేడాది సెప్టెంబర్ 27న మృతి చెందాడు. సం ఘంలో సభ్యులైన రైతులు మరణిస్తే వారి కుటుంబాలకు రూ. 25వేల ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి తెలిపారు. దాని ప్రకారమే సోమవారం మండల కేంద్రంలోని సంఘం ప్రధాన కార్యాలయంలో మల్లేశ్ భార్య లక్ష్మమ్మకు రూ. 25వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్‌చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ వార్డు సభ్యుడు జంగయ్యగౌడ్, మేనేజర్ ఐలేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 26 : చన్వెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి మహేందర్‌రెడ్డి రూ.22 వేల విలువగల మైక్ సెట్‌ను సోమవారం అందజేశారు. హెచ్ఎం శ్రీధర్ మాట్లాడుతూ.. దాత సహకారాన్ని విద్యార్థులు ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి, రాము నాయుడు, లక్ష్మి, బసవరాజు, రవి, బానప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ అందజేస్తున్న పూర్వ విద్యార్థి

మరమ్మతులు చేపట్టాలని వినతి

వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్ కరాడి శ్రీలత

తుర్కయంజాల్, ఫిబ్రవరి 26:తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఉమార్‌ఖాన్‌గూడలో తెగిన చెరువు కట్టలకు మరమ్మతులు చేపట్టాలని కౌన్సిలర్ కరాడి శ్రీలత కోరారు. సోమవారం ఇబ్రహీంపట్నం సాగునీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఉప కార్యనిర్వహణ ఇంజినీర్ ఉషారాణికి వినతిపత్రం అందజేశారు. 2020వ సంవత్సరంలో కురిసిన వర్షాలకు ఉమార్‌ఖాన్ గూడలోని చెరువు కట్ట తెగిపోవడంతో చెరువు కింది భాగంలో ఉన్న మిగతా 5 గ్రామాల చెరువులు కూడా తెగిపోయాయని, వాటికి మరమ్మతులు చేయలేదన్నారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఆదిబట్ల మున్సిపాలిటీ కౌన్సిలర్ రాములు, కొహెడ మాజీ సర్పంచ్ సానం అర్జున్ గౌడ్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

మంచాల, ఫిబ్రవరి 26 : యువత విద్యతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో వేణుగోపాలస్వామి జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు సోమవారం బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి బ్యాంకు కాలనీ శ్రీ యువసేనాయూత్ దక్కించుకోగా..రెండవ బహుమతి శ్రీరామ్‌యూత్ గెలుచుకున్నది. యువసేనా యూత్ సభ్యులకు నగదు బహుమతి కింద రూ.20 వేలు, రెండవ బహుమతి కింద రూ.15వేలు, మూడవ బహుమతి కింద రూ.10వేలు, నాల్గొవ బహుమతి కింద రూ.5వేలు అందించారు. ఈ కార్యక్రమంలో యువసేనా యూత్ సభ్యులు గణేశ్, శివ, గఫార్, శ్రీకాంత్, జహంగీర్, శివారెడ్డి పాల్గొన్నారు.

మొదటి బహుమతి గెలుచుకున్న యువసేనా యూత్ సభ్యులకు బహుమతులు అందజేస్తున్న అభిషేక్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి